మీ వార్త మాకు పంపండి: 92949 92992

02.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 53

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 5



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్: మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన గావించారు. అనంతరం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితోపాటు పలువురు నాయకులతో కలిసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి సంబరాలు జరుపుకున్నారు.

– లోపలి పేజీల్లో..

# బెట్టింగ్ జోరు

మిగతా 2

- బీజేపీ, కాంగ్రెస్ నేతలపై లక్షల్లో పందేలు
- ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ రిజల్ట్స్ విడుదల
- దేశమంతటా బీజేపీలో జోష్
- జిల్లాలోనూ సంజయ్ గెలుపుపై ధీమా
- కాంగ్రెస్‌లో కనిపించని ఉత్సాహం
- క్రాస్ ఓటింగ్‌తో గెలుపు కష్టమనే భావన..
- ముందే ఓటమిని అంగీకరించిన బీఆర్ఎస్
- మరో రెండు రోజుల్లో ఉత్కంఠకు తెర

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

హాట్‌హాట్‌గా ప్రచారంతో.. హాట్‌హాట్‌గా ఎన్నికలు ముగిశాయి. మరోరెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. ఈ క్రమంలో గెలుపు ఎవరిని వరిస్తుందా అని అభ్యర్థుల్లో ఓ వైపు ఉత్కంఠ నెలకొని ఉంటే.. మరోవైపు.. బెట్టింగ్ రాయుళ్లు తమ బెట్టింగులను జోరుగా నడిపిస్తున్నారు. మొన్నటి వరకు ఎంతో ఉత్కంఠగా ఐపీఎల్ నడిచింది. దాంతో బెట్టింగ్ రాయుళ్లంతా తమకు నచ్చిన టీమ్‌లపై బెట్టింగ్ వేస్తూ గడిపారు. ఇక ఇప్పుడు ఎన్నికల రిజల్ట్ టైమ్ రావడంతో పొలిటికల్ పార్టీల మీద ఆ బెట్టింగ్ జోరు నడుస్తోంది.



# బెట్టింగ్ జోరు

**బీజేపీ, కాంగ్రెస్ నేతలపై లక్షల్లో పందేలు**

**ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ రిజల్ట్స్ విడుదల**

**దేశమంతటా బీజేపీలో జోష్**

**జిల్లాలోనూ సంజయ్ గెలుపుపై ధీమా**

**కాంగ్రెస్‌లో కనిపించని ఉత్సాహం**

**క్రాస్ ఓటింగ్‌తో గెలుపు కష్టమనే భావన..**

**ముందే ఓటమిని అంగీకరించిన బీఆర్ఎస్**

**మరో రెండు రోజుల్లో ఉత్కంఠకు తెర**

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)**

హాట్‌హాట్‌గా ప్రచారంతో.. హాట్‌హాట్‌గా ఎన్నికలు ముగిశాయి. మరోరెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. ఈ క్రమంలో గెలుపు ఎవరిని వరిస్తుందా అని అభ్యర్థుల్లో ఓ వైపు ఉత్కంఠ నెలకొని ఉంటే.. మరోవైపు.. బెట్టింగ్ రాయుళ్లు తమ బెట్టింగులను జోరుగా నడిపిస్తున్నారు. మొన్నటి వరకు ఎంతో ఉత్కంఠగా ఐపీఎల్ నడిచింది. దాంతో బెట్టింగ్ రాయుళ్లంతా తమకు నచ్చిన టీమ్‌లపై బెట్టింగ్ వేస్తూ గడిపారు. ఇక ఇప్పుడు ఎన్నికల రిజల్ట్ టైమ్ రావడంతో పొలిటికల్ పార్టీల మీద ఆ బెట్టింగ్ జోరు నడుస్తోంది.

**బీజేపీ, కాంగ్రెస్‌లపై లక్షల్లో..**

కరీంనగర్ పార్లమెంట్ స్థానంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్టీల ఫోకస్ ఉంది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమానికి ఈ నియోజకవర్గం అండగా నిలిచింది. దానికితోడు బీఆర్ఎస్ అధినేత నిత్యం చెబుతూనే ఉంటాడు.. తనకు కరీంనగర్ అంటే సెంటిమెంట్ జిల్లా అని. ఈ క్రమంలో ఈ నియోజకవర్గంపై అంతలా ఆసక్తి పెరిగింది. ఇక్కడ మూడు పార్టీలకు గెలుపు ఎంతో కీలకం. ఉద్యమ సమయంలో బీఆర్ఎస్‌ను కాపాడింది ఈ ప్రాంతమే. బీజేపీకి అండగా నిలిచింది కూడా కరీంనగరే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కి మెజారిటీ స్థానాలు అప్పజెప్పింది ఇక్కడి ఓటర్లే. అంతేకాకుండా ఇక్కడ బలమైన అభ్యర్థులు బరిలో ఉండడంతో పోరు కూడా మరింత ఆసక్తి రేపిందని. బీజేపీ తరఫున సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్, బీఆర్ఎస్ నుండి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుండి వెలిచాల రాజేందర్ రావు పోటీ పడ్డారు.

**వెనక్కి తగ్గేదేలే..**

ముగ్గురు ముగ్గురే అన్నట్లుగా ప్రచారం సమయంలో ఎవరికి వారుగా దూసుకెళ్లారు. ఎక్కడా వెనక్కి తగ్గినట్లుగా కనిపించలేదు. రాష్ట్ర వ్యాప్తంగా బండి సంజయ్‌కు క్రేజ్ ఉన్న కారణంగా ఇక్కడ ఎలాంటి ఫలితం వస్తుందోనని ఆసక్తి కనబరుస్తున్నారు. అంతేకాకుండా గుట్టుచప్పుడు కాకుండా ఇక్కడ ఎవరూ గెలుస్తారోనని పెద్ద ఎత్తున బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. మరోవైపు.. బీఆర్ఎస్ నుండి పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ఆ పార్టీలో కీలక నేత. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో సభ్యుడిగా, కేసీఆర్ హయాంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగానూ సేవలందించారు. సహజంగానే బీఆర్ఎస్ శ్రేణులు వినోద్ గెలుపు గురించి చర్చించుకుంటున్నారు. ఇక్కడ ఎలాంటి ఫలితం ఉంటుందోనని అసక్తిగా



ఎదరుచూస్తున్నారు.

**పొన్నంకు ప్రతిష్టాత్మకం..**

మరోవైపు.. రాష్ట్రంలో మొదటి సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలుపొందడం.. ఆ వెంటనే మంత్రి వర్గంలో చోటు లభించడంతో ఆయన ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అభ్యర్థిని అనౌన్స్ చేయకముందు నుంచే ఆయన నియోజకవర్గం వ్యాప్తంగా పర్యటించడం ప్రారంభించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జోష్‌తో కరీంనగర్ స్థానాన్ని సైతం గెలిపించి అధిష్టానానికి గిఫ్ట్‌గా ఇవ్వాలని పొన్నం టార్గెట్‌గా పెట్టుకున్నారు. వెలిచాల రాజేందర్ రావుకు టికెట్ ఇప్పించి ప్రచారంలో ముందుండి నడిపించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి బలమెంత? ఎలాంటి ఫలితం వస్తుందనే ఆసక్తి నెలకొంది. ఈ మూడు పార్టీల కార్యకర్తలే కాకుండా సాధారణ జనం కూడా ఇక్కడి ఫలితం పైనా ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

**బెట్టింగ్.. కామన్**

ఇటీవల బెట్టింగ్‌లు నిర్వహించడం కామన్ అయిపోయింది. ముఖ్యంగా హాట్‌సీట్‌లో ఎక్కువ బెట్టింగ్‌లు నిర్వహిస్తారు. ఇప్పుడు కరీంనగర్ స్థానం కూడా ఈ లిస్టులో చేరిపోయింది. దీంతో బెట్టింగ్ జోరందుకుంది. పోలింగ్ సరళి ఆధారంగా బెట్టింగ్‌ను నడిపిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ గెలుస్తుందని బెట్టింగ్ నిర్వహించే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే.. బెట్టింగ్ రాయుళ్లపైనా పోలిసులు ఓ కన్ను వేశారు. కౌంటింగ్ సమయం దగ్గర పడ్డకొద్దీ అందరిలో ఉత్కంఠ మరింత పెరుగుతోంది. ప్రధానంగా కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులపై లక్షల్లో బెట్టింగ్ నడుస్తున్నట్లుగా తెలుస్తోంది.

**ఇప్పటికే విడుదలైన ఎగ్జిట్ రిజల్ట్..**

మరోవైపు.. నిన్ననే దేశవ్యాప్తంగా వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ రిజల్ట్స్‌ను విడుదల చేశాయి. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మరోసారి ఎన్డీయేనే అధికారంలోకి వస్తుందని అన్ని సర్వే సంస్థలు తేల్చాయి. అయితే.. ఒక్కో సారి సర్వే లెక్కలు సైతం తారుమారు అవుతుంటాయి. ఫలితాలకు రెండు రోజుల సమయం మాత్రమే ఉండడంతో బెట్టింగ్ జోరును మరింత పెంచినట్లుగా తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎలా ఉన్నా.. పార్టీల అభ్యర్థులపై ఉన్న నమ్మకంతో బెట్టింగ్‌లు కాస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే.. బీజేపీ గెలుస్తుందని బెట్టింగ్ కాసే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ పోటీ గురించి ఎవరూ పట్టించుకోవటం లేదని సమాచారం. ఎందుకంటే ఇటీవల ఆ పార్టీ అభ్యర్థి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. క్రాస్ ఓటింగ్‌తో ఓట్లన్నీ బీజేపీకి మళ్లినట్లుగా చెప్పకనే చెప్పారు. దాంతో ఆయన గెలుపుపై ఆయనకే నమ్మకం లేకుండాపోయింది. అందుకే.. బెట్టింగ్ రాయుళ్లు సైతం ఆ పార్టీని లైట్ తీసుకున్నారని సమాచారం.




### అవతరణ వేడుకలకు తరలిన

## మలిదశ ఉద్యమకారులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆహ్వానం మేరకు హైదరాబాద్‌లో జరుగుతున్న ఆవిర్భావ వేడుకలకు సిరిసిల్ల జిల్లా మలిదశ తెలంగాణ ఉద్యమకారులు రెండు బస్సుల్లో 78 మంది తరలివెళ్లారు. వేడుకలకు వెళ్తున్న వారికి రాచర్ల వెంకన్న, బొజ్జ కనకయ్య గార్లు కో అర్డినేటర్లు గా వ్యవహరించగ బుర్క గోపాల్, వాసరవేణి పర్శరాములు, కనపర్తి జగదీష్, పోతుల నారాయణ, గోనె ఎల్లప్ప, జంగం మధు, జింక్ భాస్కర్, ఓరకంటి రామకృష్ణ, బుర్క బాబ్జీ, విజయ్, శనిగరం రాములు, ఆర్.రామేశ్వర్ రెడ్డి తదితరులు తరలి వెళ్లారు. ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇంత మంచి ఏర్పాట్లు చేసి గౌరవముగా ఆహ్వాని%శీ%చినందుకు గౌరవ కలెక్టర్, ఇతర అధికారులకు, ప్రభుత్వంనకు మలిదశ ఉద్యమకారులు ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లంతకుంటలో ఆవిర్భావ వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఊట్కూరి వెంకటరమణారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని సీఎం నేతృత్వంలో మానకొండూ ర్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఆధ్వర్యంలో కృషి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస మూర్తి, ఏపివో చంద్రయ్య, ఏపిఎం వాణిశ్రీ, ఎంపిటిసిలు ఒగ్గు నర్సయ్య యాదవ్,తీగల పుష్పలత గౌడ్,ముత్యం రెడ్డి, మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, అర్షద్, టిఏలు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో అధ్యక్షులు రాఘవరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం రాఘవ రెడ్డి మాట్లాడుతూ నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ వల్ల తెలంగాణ వచ్చిందని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద ఉపాధ్యక్షులు గొడుగు తిరుపతి జండా ఎగురవేశారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మండలం లోని అన్ని ప్రభుత్వ,కార్యాలయాలు పాఠశాల ల వద్ద అధికారులు,ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు ఈ వేడుకల్లో మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిది పసుల వెంకటి, కాంగ్రెస్ నాయకులు బాల పోచయ్య, ఒగ్గు రమేష్, సురేందర్ రెడ్డి, మల్లేశం, బాల్ రెడ్డి, బడుగు లింగం, మహేందర్ రెడ్డి, మల్లేశం, నరేష్, నరేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దత్తు, రాకేష్, ఎల్లారెడ్డి, బాలరాజు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, కర్ర లక్ష్మణ్, దేశెట్టి శ్రీనివాస్, మ్యాకల మల్లేశం, శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఉద్యమకారులకు సముచిత స్థానం

**ఎంపీపీ వెంకటరమణా రెడ్డి**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** తెలంగాణ మలి దశ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని ఎంపీపీ వెంకటరమణా రెడ్డి అన్నారు,ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా, లాఠీ దెబ్బలను తట్టుకొని కేసులకు భయపడకుండ పోరాడిన ప్రతి ఉద్యమకారున్ని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌరవం కల్పిస్తున్నారని అన్నారు.మండలంలోని తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉద్యమకారులను ఎంపీపీ శాలువాలతో సత్కరించారు,ఫుడ్ కమిషన్ సభ్యుడు, ఓరుగంటి ఆనంద్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ, పాక్స్ వైస్ ప్రెసిడెంట్ గొడుగు తిరుపతి, కో ఆప్షన్ మెంబర్ ఎం డి సలీం, ముబీన్,లక్ష్మణ్,కడగండ్ల తిరుపతి, నాగరాజు, తెలంగాణ శ్రీనివాస్, నారాయణ గౌడ్, ఎంద్ర చందన్, బుచ్చిరెడ్డి, సావనపెల్లి రాకేష్, బాలయ్యను సత్కరించారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

### అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్లలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల



నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పది వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బాగా పనిచేసి విజయవంతముగా పూర్తి చేసిన ఉద్యోగులు, అధికారులు, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తూ, ఇదే స్ఫూర్తినీ భవిష్యత్ లో కొనసాగిస్తూ మన రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో ఉమా రాణి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మద్దతుతోనే తెలంగాణ సిద్ధించింది...

### 1200 మంది ఆత్మ బలిదాన పాపం కాంగ్రెస్‌దే..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు కొనసాగిన పోరాటంలో ఎంతోమంది ఆత్మ బలిదానం చేసుకున్నారని, దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు విషయంలో నాన్చుడు ధోరణి అవలంబించిందని, దాదాపు 1200 మంది బలిదానం అయితే తప్ప రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ ముందడుగు వేయలేదని , రాష్ట్రం జరిగిన బలిదానాల పాపం కాంగ్రెస్ దేనని, బిజెపి మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , బిజెపి శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి, ప్రజలందరికీ తెలంగాణ



అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిందన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని మరువలేమన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందనే కాంగ్రెస్ వాదుల తీరుపై ఆయన మండిపడ్డారు. సోనియా గాంధీ ఏ హోదాలో తెలంగాణ ఇచ్చింది.? దేశ ప్రధాని, లోక్ సభ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే,సోనియా గాంధీ ఎలా ఇచ్చినట్టువుతుందని ప్రశ్నించారు. నాడు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇచ్చే అవకాశం ఉన్న కూడా దాటవేత ధోరణిని అవలంబించిందని, తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుండా అడ్డుకొని 1200 మంది ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణమైందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1200 మంది ప్రాణాలు పోయేదాక చూసిన సోనియా దేవత ఎట్లా అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదని , తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు, ఆశయాలు నెరవేర్చడం బిజెపితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర , జిల్లా నాయకులు బాస సత్యనారాయణ రావు, మేకల ప్రభాకర్ యాదవ్ , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ దండు కొమురయ్య మలుగూరు సమ్మిరెడ్డి కన్న కృష్ణ, కటకం లోకేష్, దుబ్బాల శీను పుప్పాల రఘు, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, దుర్శెట్టి అను ప్, పవన్, జితేందర్ బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, రాగి సత్యనారాయణ, శ్రీనివాస్, సుధాకర్, బండారు గాయత్రి, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో ఈ రోజు (జూన్ 2 ఆదివారం)

**1806:** భారతీయ స్టేట్ బ్యాంకు స్థాపించబడింది.
**1953:** యునైటెడ్ కింగ్‌డమ్ కు మహారాణిగా రెండవ ఎలిజబెత్ పట్టాభిషేకం
**1910:** చార్లెస్ రోల్స్ - ఇంగ్లీష్ ఛానెల్ ను 95 నిమిషాలలో విమానం పై రెండువైపుల ప్రయాణించిన మొదటి వ్యక్తిగా చరిత్రలోనిలిచిన రోజు.
**2014:** భారతదేశంలో 29 వ రాష్ట్రంగా తెలంగాణ 10 జిల్లాలతో అవతరణ.
**2014:** భారతదేశంలో 13 జిల్లాలతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ.

**జననాలు**

**1889:** దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రత్న. (మ. 1928).
**1897:** కొత్త భావయ్య, చారిత్రక పరిశోధకుడు.
**1939:** విష్ణు నారాయణ్ నంబూత్రి, మలయాళ కవి. పద్మశ్రీ పురస్కార గ్రహీత.
**1943:** ఇళయరాజా, భారత ప్రముఖ గాయకుడు, సినిమా గీత రచయిత, సంగీత దర్శకుడు.
**1956:** మణిరత్నం, భారత దేశ ప్రముఖ సినిమా దర్శకుడు.
**1961:** యలమంచిలి సుజనా చౌదరి, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యాపారవేత్త మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు.
**1988:** హేమచంద్ర, తెలుగు సినిమా పరిశ్రమకు చెందిన నేపథ్య గాయకుడు.

**మరణాలు..**

**1882:** గిసేప్పి గరిబాల్డి, ఇటాలియన్ జనరల్ మరియు రాజకీయ నాయకుడు. (జ. 1807)
1988: రాజ్‌కపూర్, భారత దేశ ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మరియు నిర్మాత మరణం. (జ. 1924)

**జాతీయ దినాలు**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.**

(సేకరణ : బూట్ల సూర్య ప్రకాష్, బెజ్జంకి)

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన గావించారు. అనంతరం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితోపాటు పలువురు నాయకులతో కలిసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1969 నాటి నుండి తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది విద్యార్థుల ఉద్యమకారుల పోరాటంతో బలిదానాలతో తల్లి సోనియా గాంధీ ప్రత్యేక చొరవతో తెచ్చుకున్న తెలంగాణలో పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో ఉన్న ఈ తెలంగాణను అప్పులపాలు చేసిన విషయం, అభివృద్ధి పేరుతో స్కాములకు అవినీతికి పాల్పడిన విషయాలను తెలంగాణ ప్రజలు గమనించి, ఆ దుర్మార్గ కేసీఆర్ ప్రభుత్వం నుండి విముక్తి కోరుకున్న తెలంగాణ ప్రజలు, స్వరాష్ట్రంలో తాము కన్న కలలను సాకారం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సరైన పరిపాలన అందిస్తుందని నమ్మారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన పట్ల నేడు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేస్తూ ఈ సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మరొకసారి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.


అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరై సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, చెర్ల పద్మ,పులి ఆంజనేయులు గౌడ్, రహమత్ హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, ఎస్ ఏ మోసిన్, మాచర్ల ప్రసాద్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, గంట కళ్యాణి శ్రీనివాస్, భూమా గౌడ్, బొబ్బిలి విక్టర్, వెన్న రాజమల్లయ్య, కల్వల రామచందర్ , ముల్కల ప్రవీణ్ ,కొత్తకొండ శంకర్, కర్ర రాజశేఖర్, మామిడి అనిల్ కుమార్, కాడి శంకర్, జి డి రమేష్, దీకొండ శేఖర్, పడిశెట్టి భూమయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆసిఫ్, స్వప్న శ్రీ, వంగల విద్యాసాగర్, కుంభాల రాజు కుమార్, నాగుల సతీష్, వెన్నం రజిత, కరీం, పర్వత మల్లేశం, హసీనా, రాచర్ల పద్మ, ఆస్తాపురం తిరుమల, మాదాసు శ్రీనివాస్, నెల్లి నరేష్, పోరండ్ల రమేష్, బత్తిని చంద్రయ్య గౌడ్ ,శ్రీరాముల రమేష్, షబానా మహమ్మద్, గొర్రె శివ, సిరికొండ శివప్రసాద్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండలంలో ఘనంగా వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బెజ్జంకి మండలంలో అన్ని ప్రభుత్వ , ప్రైవేటు సంస్థలలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. బెజ్జంకి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై జే. కృష్ణారెడ్డి, జాతీయ జెండాను ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు ముక్కిసా రత్నాకర్ రెడ్డి, బిజెపి కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ మొర్చ కార్యదర్శి కరివేధ మహిపాల్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ లను మండల పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. మండల కేంద్రము బెజ్జంకి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఎంపీడీవో లక్ష్మప్ప, మండల విద్యా వనరుల కేంద్రం లో శ్రీరాములు, హై స్కూల్ లో రేవతి , ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండా ను ఎగరవేసి వేడుకలు నిర్వహించారు.


తహాశీల్దార్ కార్యాలయంలో..


బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ


బెజ్జంకి పంచాయతీ కార్యఆలయంలో..


కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


బీజేపీ ఆధ్వర్యంలో..


జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ నిర్మల

cinema




# దివి.. హాట్ లుక్స్

దివి వడ్త్యా తెలుగు చిత్ర పరిశ్రమలో వర్ధమాన నటిగా అలరించింది. ఆమె 2019 లో బ్లాక్ బస్టర్ చిత్రం మహర్షితో రంగప్రవేశం చేసింది, అక్కడ ఆమె మహేష్ బాబుతో స్క్రీన్ పంచుకుంది. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా దివికి ఇండస్ట్రీలో మంచి స్టార్ట్ ఇచ్చింది. ఆమె క్లుప్తమైనప్పటికీ చెప్పుకోదగ్గ నటన ప్రేక్షకులను మరియు పరిశ్రమలోని వ్యక్తుల దృష్టిని ఆకర్షించింది.